# <u>పత్రికా ప్రకటన</u>

తేది.14.02.2018.

## <u>భవానీపురం బాలికల హోమ్ నుండి తప్పిపోయిన బాలికల గుర్తింపు</u>

విజయవాడ సిటీ, భవానీపురం పోలీస్‌స్టేషన్ క్రైం నెం.82/2018 అండర్ హెడ్ గార్ల్స్ మిస్సింగ్ కేసులో చేకు దివ్య (14) సంవత్సరాలు మరియు గుంజా రమాదేవి (17) సంవత్సరాలు అను వారు ది.07.02.2018న అభయా షెల్టర్ హోమ్ ఫర్ గార్ల్స్ నుంచి పారిపోవడం జరిగింది.

ది.07.02.2018న జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా, ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో, పశ్చిమ డివిజన్ ఏసిపి శ్రీ జి.రామకృష్ణ గారి పర్యవేక్షణలో, భవానీపురం పోలీస్‌స్టేషన్ సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి గుంటూరు, తెనాలి, ఒంగోలు, మచిలీపట్నం మరియు గుడివాడలు వెళ్ళి తప్పిపోయిన బాలికల ఫోటోలను లోకల్ ఛానల్స్ ద్వారా మరియు పత్రికా ప్రకటనల ద్వారా తెలియచేసి విచారించగా చేకు దివ్య విజయవాడ నుండి ట్రైన్‌లో ఒంగోలు వెళ్ళి రైల్వేస్టేషన్‌లో ఉండగా తోటి ప్రయాణికులు ఆ బాలికను గుర్తించి ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగా ఆ విషయం తెలుసుకుని భవానీపురం పోలీస్‌స్టేషన్ సిబ్బంది చేకు దివ్యను విజయవాడ తీసుకురావడం జరిగింది.

అదేవిధంగా ది.13.02.2018న గుంజా రమాదేవి తెనాలిలోని కఠివరంలో వున్నట్లు భవానీపురం పోలీస్‌స్టేషన్ సిబ్బంది తెలియడంతో రమాదేవిని కూడా తీసుకునివచ్చి ఆమెను విజయవాడ చైల్డ్ వెల్ ఫేర్ కమిటీ (సి.డబ్ల్యూ.సి) ముందు హాజరు పరచడమైనది.

ఈ క్రమంలో తప్పిపోయిన బాలికలను గుర్తించడంలో కృషిచేసిన భవానీపురం పోలీస్‌స్టేషన్ సిబ్బందిని జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్ గారు అభినందించినారు.

--xx--